
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 37.0 । కనిష్ఠం : 26.0

ANDHRAJYOTHY

5



నాగర్‌కర్నూల్

జిల్లా వార్తలు

శనివారం 10 మే 2025

సిర్సవాడ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ఆలయం ఆవరణలో ధ్వజారోహణ
- లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు
- 11న స్వామి వారి కల్యాణం, 12న రథోత్సవం

6





ఖిల్లాఘణపురం దొంతికుంట తండా రహదారి పక్కన అస్తవ్యస్తంగా ఉన్న సాగునీటి కాలువ

సాగునీరు పారేదెలా..?

- పంట కాలువల్లో పేరుకున్న పూడిక
- ఏపుగా పెరిగిన జమ్ము, ముళ్ల పొదలు
- లైనింగ్ లేక తరచూ గండ్లు
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో వెలుగు చూసిన వాస్తవాలు

ఆంధ్రజ్యోతి విజిట్

ఉమ్మడి పాలమూరులోని సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీరున్నా పూర్తి ఆయకట్టుకు అందే పరిస్థితి లేదు. ప్రధాన కాలువలతో పాటు, పిల్ల కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం సమస్యగా మారింది. ఏళ్ల తరబడి మరమ్మతులు చేపట్టకపోవడం, జమ్ము, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం, పూడిక నిండిపోవడంతో సాగునీరు ముందుకు పారని పరిస్థితి నెలకొన్నది. లైనింగ్ దెబ్బతినడంతో కాలువలకు ఏటా గండ్లు పడి పంటలు నీట మునిగి రైతులు నష్టపోతున్నారు. ప్రధానంగా చివరి ఆయకట్టుకు సాగు నీరందక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల స్థానిక రైతులే స్వయంగా డబ్బు ఖర్చు చేసుకొని కాలువల్లో జమ్ము, పిచ్చి మొక్కలను తొలగించుకుంటున్నారు. ప్రస్తుత వేసవి ముగిసేలోగా కాలువలకు మరమ్మతులు, పూడిక తొలగింపు పనులు చేపట్టి పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల పరిధిలోని కాలువలను శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. ఈ సందర్భంగా పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి.

- నెట్‌వర్క్ (ఆంధ్రజ్యోతి)

వివరాలు 7లో..



గద్వాల : ప్యాకేజీ కాలువలో పేరుకుపోయిన సిల్ట్, మొలిచిన కంపచెట్లు



ఆర్డీఎస్ కాలువలో పేరుకుపోయిన సిల్ట్, మొలిచిన కంపచెట్లు



అమరచింత: పామిరెడ్డిపల్లి శివారులో భూత్పూర్ రిజర్వాయర్ కాలువ దుస్థితి

18న సౌర గిరి జల వికాస పథకం ప్రారంభం

- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ బదావత్ సంతోష్



పెట్రాల్‌చేను గిరిజనుల భూములు పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

పదర/మన్ననూర్, మే 9 (ఆంధ్రజ్యోతి): సౌర గిరి జల వికాస పథకాన్ని నల్లమల గిరిజన ప్రాంతంలో ఈ నెల 18 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ అమ్రాబాద్, పదర మండలాల్లో ఆదివాసీ చెంచు రైతులు సాగు చేసే పొలాలను పరిశీలించారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు, వెంకటేశ్వర్ల బావి, మాచారం, పదర మండలంలోని పెట్రాల్ చేను ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్‌వోఎఫ్ పట్టా భూములను అటవీ శాఖ అధికారుల సమక్షంలో పరిశీలించారు. సౌర గిరి జల వికాస పథకం గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, ప్రత్యేక అధికారి, డీటీటీవో ఫిరంగి, తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో వెంకటయ్య, ఎఫ్ఆర్‌వో వీరేష్ తదితరులు ఉన్నారు.



వనపర్తి : పెబ్బేరు మండలం వెంకటాపురం గ్రామంలో అకాల వర్షానికి నేలకు ఒరిగిన వరి పైరు(ఫైల్)

పరిహారం కోసం.. ఎదురుచూపులు

- అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలు
- జిల్లాలో 1,145 ఎకరాల్లో నష్టం
- 318 ఎకరాల్లో వరి, 827 ఎకరాల మామిడి..
- ప్రభుత్వానికి సర్వే నివేదించామంటున్న అధికారులు

వనపర్తి రూరల్, మే 9 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలకు వనపర్తి జిల్లాలో 1,145 ఎకరాల్లో వరి, మామిడి పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వం అందించే నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. ఏప్రిల్ నెలలో అకాల వర్షాలు ఈదురు గాలుల వలన 318 ఎకరాల్లో వరి, 827 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. జిల్లాలో చాలా మంది మామిడి తోటలను కౌలుకు తీసుకొని పంటలను సాగు చేస్తున్నారు. అకాల వర్షం ఈదురు గాలులతో మామిడి కాయలు అంతా నేల రాలిపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు పరిహారం అందించాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నష్ట పరిహారం ఇవ్వాలి..



8 ఎకరాల్లో వరి సాగు చేశాను. గత నెలలో అకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంట నేలమట్టం అయ్యింది. ప్రతీ ఏడాది ఎకరాకు సుమారు 32 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ఈ ఏడాది వరి నేల మట్టం కావడంతో ఈ ఏడాది 16 క్వింటాళ్లు కూడా రాలేదు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తే వానకాలం పెట్టుబడికి ఉపయోగపడతాయి.

- తిరుపతయ్య, రైతు పెద్దగూడెం,

వివరాలు ప్రభుత్వానికి అందజేశాం



ఏప్రిల్ నెలలో అకాల వర్షాలు, ఈదురు గాలులకు వరి, మామిడి రైతులు నష్టపోయారు. ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగిందో సర్వే చేసి రైతుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించాం.

- గోవింద్ నాయక్, అగ్రికల్చర్ ఏడీ





పీపనగండ్ల మండలం గోవర్ధనగిరిలో రాలిన మామిడి (ఫైల్)



పెద్దమందడి సమీపంలో కుంట నీటిలో ఈత కొడుతున్న చిన్నారులు

ఎండలు తీవ్రం.. ఈతతో ఉపశమనం

ఎండలు తీవ్రమవుతున్నాయి. దీంతో ఉపశమనం పొందేందుకు వనపర్తి జిల్లా, పెద్దమందడి కేంద్రం సమీపంలో, వనపర్తి మండలం, చిట్యాలకు వెళ్లే దారి సమీపంలోని కుంటల్లో చిన్నారులు సరదాగా ఈత కొడుతూ.. వేసవి తాపం తీర్చుకుంటున్నారు. ఈ దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం తన కెమెరాలో బంధించింది.

- 'ఆంధ్రజ్యోతి' సీనియర్ ఫొటోగ్రాఫర్ వనపర్తి జిల్లా



చిట్యాల గ్రామానికి వెళ్లే దారిలోని కుంట నీటిలో ఈత కొడుతున్న చిన్నారులు

నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

జిల్లాస్థాయి లే అవుట్ కమిటీ సమావేశంలో వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

. వనపర్తిరాజీవ్‌చౌరస్తా, మే 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని వసతులు ఉంటేనే లే అవుట్లకు అనుమతి వస్తుందని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ లే అవుట్ ఆమోదం పొంది ఫైనల్ లే అవుట్ ఆమోదం కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించారు. లే అవుట్‌లలో నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించిన 2 లే అవుట్లను కమిటీ షరతులతో కూడిన ఆమోదం తెలిపింది. మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్న వాటిని కమిటీ ఆమోదించ లేదు. మొత్తం 7 లే అవుట్లు కమిటీ ముందుకు వచ్చాయి. నిబంధనల ప్రకారం అన్ని మౌలిక వసతులు ఉంటేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... లే అవుట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు కాగానే సంబంధిత రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్, మునిసిపల్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించాలన్నారు. ప్రతీ శాఖకు చెక్‌లిస్టు ఉంటుందని, చెక్‌లిస్టు ప్రకారం చూసుకొని అన్ని నిబంధనలు సరిగ్గా ఉంటే జిల్లా కమిటీకి సిఫారసు చేయాలని ఆదేశించారు. లే అవుట్ అనుమతి లేకుండా ఇళ్లు ప్రారంభించిన వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, డీఈ ఆర్అండ్‌బీ, మునిసిపల్ కమిషనర్లు, టీపీవోలు, లే అవుట్ యజమానులు, ప్లానర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అందగత్తెల రాకతో..

పాలమూరుకు ప్రపంచ ఖ్యాతి

- పిల్లలమర్రి సందర్శనకు ప్రపంచ సుందరీమణులు
- 16న జిల్లాకు రానున్న 22 మంది అమెరికన్ భామలు
- మహిళా పోలీసులతో ప్రత్యేక బందోబస్తు
- ఏర్పాట్లపై సమీక్షించిన ఉన్నతాధికారులు

మహబూబ్‌నగర్, మే 9 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ సుందరీమణులు పాలమూరుకు రానున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు 'మిస్ వరల్డ్ - 2025' వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న సుందరీమణులను బృందాలుగా విభజించి రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన పర్యాటక కేంద్రాలకు పంపిస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా అయిన పాలమూరుకు అమెరికా గ్రూప్‌నకు చెందిన 22 మంది భామలు వస్తున్నారు. పట్టణ సమీపంలోని పిల్లలమర్రి పర్యాటక కేంద్రాన్ని సందర్శించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు మహావృక్షం వద్ద సందడి చేయనున్నారు. ఈ కార్యక్రమంతో పాలమూరు పేరు ప్రఖ్యాతులు, పిల్లలమర్రి ప్రత్యేకతలు ప్రపంచానికి తెలియనున్నాయి. సుందరాంగుల పర్యటన సజావుగా సాగేలా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి, పరిస్థితులను అధ్యయనం చేశారు. చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. సుందరీమణులకు పిల్లలమర్రి మహావృక్షంతో పాటు ఇక్కడి పురాతన దేవాలయం, మ్యూజియం, జింకలపార్కులను చూపించాలని నిర్ణయించారు. .

ప్రత్యేక అతిథులను ఆకట్టుకునేలా..

పాలమూరుకు ప్రత్యేక అతిథులుగా రానున్న ప్రపంచ సుందరీ మణులను ఆకట్టుకునేలా పిల్లలమర్రి ప్రాంతాన్ని తీర్చిదిదేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకోసం ఈవెంట్ మేనేజర్‌లను రంగంలోకి దించారు. వాల్ పెయిటింగ్, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరి, మహావృక్షం వద్ద ఆకర్షణీయమైన

- మిగతా 6లో..



పిల్లలమర్రి వద్ద ఏర్పాట్లు చేయుస్తున్న అధికారులు

కేసుల పరిష్కారానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి ప్రేమలత

- జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎన్. ప్రేమలత

గద్వాల క్రైం, మే 9 (ఆంధ్రజ్యోతి): జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పోలీస్ అధికారులతో న్యాయాధికారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులు పోలీస్ స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరుగకుండా ఇరువర్గాలకు అవగాహన కల్పించాలన్నారు. రాజీమార్గమే రాజమర్గామని.. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు, సమయం వృథా కాకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వీ.హెచ్ పూజిత, డీఎస్పీ మొగులయ్య, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



నిల్వచేసిన ధాన్యాన్ని కాంటా చేస్తున్న హమాలీలు

సరిహద్దులో 'బోనస్' దందా

- తెలంగాణలోకి అక్రమంగా కర్ణాటక ధాన్యం
- సొమ్ము చేసుకుంటున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు
- కొత్తపల్లిలో 500 బస్తాల ధాన్యం గుర్తింపు
- ఉన్నతాధికారులకు విన్నవించిన తహసీల్దార్, ఐకేపీ సెంటర్ నిర్వాహకులు

6



మహబూబ్‌నగర్‌లో గల పిల్లలమర్రి

అందగత్తెల రాకతో... పిల్లలమర్రికి ప్రపంచ ఖ్యాతి

(5వ పేజీ తరువాయి)

పూలతొట్లు, ఫొటోలు దిగేందుకు వ్యూ పాయింట్‌లను సిద్ధం చేస్తున్నారు. ఈ ఏర్పాట్లతో మరో వారం రోజుల్లో పిల్లలమర్రి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

మిస్ వరల్డ్ - 2025 పోటీల్లో పాల్గొననున్న సుందరీమణులు పాలమూరు సందర్శనకు రానున్న నేపథ్యంలో మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు. వారు పిల్లలమర్రిలో గడిపే రెండు గంటల సమయంతో పాటు, వారు వచ్చి, తిరిగి వెళ్లే వరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. అందు కోసం దాదాపు వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసేందుకు పోలీస్‌శాఖ ప్రణాళికను రూపొందించింది. మొదటి అంచెలో సుందరీమణుల చుట్టూ వలయంలా మహిళా పోలీసులు భద్రత కల్పిస్తారు. అందుకోసం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మహిళా పోలీసులంతా తరలి రానున్నారు. మిగతా రెండు అంచెల్లో వివిధ స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది ఉంటారు. వారందరూ రోడ్డుమార్గంలో ఏసీ బస్సులో పిల్లలమర్రికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దు అయిన బాలనగర్ శివారు నుంచి పిల్లలమర్రి వరకు దారిపొడవునా బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

సమీప గ్రామాల్లో విస్తృత తనిఖీలు

పిల్లలమర్రి పర్యాటక కేంద్రం సమీప గ్రామాలైన దొడ్డలోనిపల్లి, తిమ్మసానిపల్లి, సత్యమన్నకాలనీ, బోయపల్లి, హనుమాన్‌తండాలతో పాటు ఇతర ఆవాసాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలు, అవాసాల్లో నివసిస్తున్న వారి వివరాలను సేకరిస్తున్నారు. ఇళ్లల్లో ఎవరు ఉంటారు, అద్దెకు ఎవరు ఉంటున్నారు తదితర వివరాలు తెలుసుకోవడంతో పాటు, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో నేరచరిత్ర ఉన్న వారి వివరాలను ఇప్పటికే సేకరించారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. 16న సాయంత్రం మెట్టుగడ్డ నుంచి పిల్లలమర్రి వరకు వాహనాల రాకపోకలను దారి మళ్లించనున్నారు.

క్రైం కార్నర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి


జగపతిరెడ్డి (ఫైల్)

తాడూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో శుక్రవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి ప్రధాన రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందారు. తాడూరు మండల కేంద్రంలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ గురుస్వామి తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ మండలం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన జగపతి రెడ్డి (58) ద్విచక్రవాహనంపై తాడూరు ఉంచి వెంకటాపూర్ వెళ్తున్నాడు. చిన్నంబావికి చెందిన సురేశ్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తూ పెట్రోలు బంకు వద్ద వెనుక నుంచి ఢీకొన్నాడు. దీంతో జగపతిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని నాగర్‌కర్నూల్ ప్ర భుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అత డి తండ్రి కమలాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

చారకొండ (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, చారకొండ మండలం, తుర్కలపల్లి వద్దగుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వృద్ధురాలు మృతి చెందింది. తుర్కలపల్లి గ్రామానికి చెందిన కురిమేటి శ్యామలమ్మ (60) రహదారిపై నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ శంషుద్దీన్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త నారయ్య ఏడాది క్రితమే అనారోగ్యంతో మృతి చెందాడు. సంఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ తెలిపారు.

ట్రాక్టర్ ట్రాలీ కిందపడి డ్రైవర్..

భూత్పూర్ (ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్ ట్రాలీ కింద పడి డ్రైవర్ మృతి చెందాడు. భూత్పూర్ ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వైఎస్ఆర్ కడప జిల్లా, పొద్దుటూరు మండలం చౌడూరుకు చెందిన యనమల రామసంజీవరెడ్డి (38) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. అతడి చిన్నాన్న యనమల లక్ష్మీనారాయణతో కలిసి పాలమూరు విశ్వవిద్యాలయం వద్ద ఉంటున్నాడు. నారాయణపేట జిల్లా కోస్గి వద్ద పని కోసం వెళ్లిన అతడు బుధవారం సాయంత్రం స్వగ్రామం చౌడూరుకు బయలుదేరాడు. జాతీయరహదారిపై, భూత్పూర్ మండలం అన్నాసాగర్ వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి పక్కనే ఉన్న ఇనుప రెయిలింగ్‌ను ఢీకొన్నది. దీంతో అతడు ఎగిరిపడి ట్రాలీ కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనపై లక్ష్మీనారయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి


మహేందర్ (ఫైల్)

పెద్దకొత్తపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌క ర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ మహేంద ర్(34)రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మహేందర్ ఒక డ్యూటీ నిమిత్తం గురువారం ఉద యం 11గంటల సమయంలో హైదరాబాద్‌లోని మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూటీపై వెళ్తున్నారు. ఓ కారు ఇతని స్కూటీని ఢీకొట్టడం తో మహేందర్ కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుపోగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇతనిది జిల్లా లోని లింగాల స్వగ్రామం. మహేందర్‌కు భార్య అంజలి, ఒక కొడుకు ఉన్నారు.

కారు బోల్తాపడి ఒకరికి గాయాలు

వంగూరు (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, వంగూరు మండలం, ఆరె మైసమ్మ ఆలయం వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వంగూరుకు రామస్వామి శుక్రవారం ఉదయం కారులో కల్వకుర్తికి బయలుదేరాడు. హైదరాబాద్- శ్రీశైలం ప్రధాన రహదారి పక్కనున్న ఆరె మైసమ్మ ఆలయం వద్ద కారు అదుపు తప్పి బోల్తాపడింది.

ప్రమాదంలో రామస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి, అంబులెన్సులో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సరిహద్దులో 'బోనస్' దందా


గత ఏడాది నిల్వచేసిన ధాన్యాన్ని కాంటా చేస్తున్న హమాలీలు

- తెలంగాణలోకి అక్రమంగా కర్ణాటక ధాన్యం
- సొమ్ము చేసుకుంటున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు
- కొత్తపల్లిలో 500 బస్తాల ధాన్యం గుర్తింపు
- జిల్లా అధికారులకు విన్నవించిన తహసీల్దార్, ఐకేపీ అధికారులు

గద్వాల, మే 9 (ఆంధ్రజ్యోతి): వరి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బుల కోసం కొందరు ధాన్యం కేంద్రాల నిర్వాహకులు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారు. జిల్లాలోని మార్కెట్‌లో కొనుగోలు చేసిన ధాన్యంను కేంద్రాలకు తరలించి రైతుల పేరుతో మళ్లీ విక్రయిస్తున్నారు మరి కొందరు కర్నాటక ధాన్యాన్ని కొనుగోలు చేసి సరిహద్దు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇక్కడి నిర్వాహకులకు కొందరు రైతులు కూడా సహకరిస్తుండడం గమనార్హం. జోగుళాంబ గద్వాల జిల్లాలో 68,896 ఎకరాల్లో వరిసాగు చేశారు. దాదాపు 2.20లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అందులో 1.37లక్షల మెట్రిక్ టన్ను ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశారు. ఇందుకోసం 69 కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయగా దాదాపు 65 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారం భమయ్యాయి. ఇప్పటివరకు 29వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు.

కేంద్రాల్లోకి రాత్రివేళ ధాన్యం తరలింపు

ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తుండటంతో రైతులు ఎక్కువగా సన్నాలను మాత్రమే పండిస్తున్నారు. మద్దతు ధర రూ.2300 లతోపాటు మరో రూ.500బోనస్ వస్తుండటంతో క్వింటాకు రూ.2800 రైతులు పొందుతున్నారు. కర్నాటకలో క్వింటా రూ.1900ల నుంచి రూ.2000 వరకు ధర పలుకుతున్నది. దీంతో రాయిచూర్ బార్డర్‌లోని కొనుగోలు కేంద్రాలకు కర్నాటక నుంచి ధాన్యాన్ని తీసుకువస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి సెంటర్ నిర్వాహకులు సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వెంకటాపురంతో పాటు దాని పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో యథేచ్ఛగా సాగుతుందని అంటున్నారు. అలాగే గద్వాల వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని స్థానికంగా ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి రాత్రివేళ తరలిస్తున్నారు. కొందరు రైతులు బాకీ డబ్బులు చెల్లించేందుకు, త్వరగా విక్రయాలు చేసుకోవడానికి గద్వాల మార్కెట్‌లో మద్దతు ధరకంటే తక్కువ ధరకే సన్నాలను విక్రయిస్తున్నారు. ఈ ధాన్యాన్ని అక్రమార్కులు ధాన్యం కేంద్రాలకు తరలించి, బినామీ రైతుల పేరుతో సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

కొత్తపల్లి సెంటర్‌లో 500 బస్తాలు గుర్తింపు

గద్వాల మండలం కొత్తపల్లి కొనుగోలు కేంద్రంలో ఓ రైతు, కేంద్రం నిర్వాహకులతో కుమ్మక్కై దాదాపు 500 బస్తాలను విక్రయిస్తున్నాడు. దీనిని గుర్తించిన రైతులు అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఐకేపీ, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు విచారించారు. అప్పటికే దాదాపు 140సంచులు కాంటా కాగా మిగిలిన ధాన్యాన్ని నిలుపుదల చేశారు. రైతును విచారించగా తాను గత ఏడాది పండించిన పంటతోపాటు కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులో ఉంచానని, ఇప్పుడు విక్రయించడానికి తెచ్చానని బదులివ్వడంతో నిల్వచేసిన రైస్‌మిల్లులో అధికారులు విచారించారు. మా దగ్గర ఏరైతు నిల్వ చేయలేదని తేలడంతో అదే విషయాన్ని అదనపు కలెక్టర్‌కు నివేదికను అందించారు. దీంతో ప్రస్తుతం కొనుగోలు నిలిచి పోయాయి. ఈ విషయంపై అధికారులు సీరియస్‌గా ఉన్నారు. ఇంకా ఎన్నిసెంటర్లలో ఇలాంటి వ్యవహారం జరుగుతున్నదో అని ఆరా తీస్తున్నారు. ఐకేపీ, వ్యవసాయ విస్తరణ అధికారుల పాత్రపై విచారణ చేస్తున్నారు. బోనస్ కోసం అక్రమ మార్గంలో ధాన్యం తెచ్చిన రైతులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

సిర్సవాడ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ఆలయ ఆవరణలో ధ్వజారోహణ
- లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు
- 11న స్వామి వారి కల్యాణం, 12న రథోత్సవం


గర్భాలయంలో కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి మూల విరాట్


శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలు

తాడూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, తాడూరు మండలం సిర్సవాడలో లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు వేకువజామున సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవచనం చేశారు. సాయంత్రం నిర్వహించిన ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అలాగే గ్రామ దేవత అసురాలమ్మ విగ్రహ ప్రతిష్ఠను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

13వ తేదీ వరకు ఉత్సవాలు

తొలిరోజు ధ్వజారోహణంతో ప్రారంభమైన ఉత్సవాలు 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 10వ తేదీన ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ పూర్తయిన తర్వాత పంచసూక్త పారాయణం నిర్వహించనున్నారు. 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో సామూహిక గీతాయజ్ఞం నిర్వహిస్తారు. సాయంత్రం స్వామి వారి ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని అట్టహసంగా నిర్వహించనున్నారు. 11న ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం ఉంటాయి. 9 గంటలకు మండపంలో సుదర్శన హోమం నిర్వహిస్తారు. అనంతరం 11:30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీసేవ నిర్వహించనున్నారు. 12న తెల్లవారుజామున కుంభ నివేదన అనంతరం రథోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం ఆలయం చుట్టూ ఎద్దుల బండ్ల ఊరేగింపు ఉంటుంది. 13న స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ తర్వాత 108 బిందెల నీటితో నిర్వహించనున్న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, బీజేపీ నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జ్ దిలీప్‌కుమార్ హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అంగరంగ వైభవంగా పద్మావతి పరిణయోత్సవం


వట్టెం వెంకన్న ఆలయంలో పద్మావతి శ్రీనివాసుడి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

బిజినేపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : భక్తుల గోవింద నామస్మరణల మధ్య పద్మావతి శ్రీనివాసుడి పరిణయోత్సవం వైభవంగా నిర్వహించారు. మండలంలోని వట్టెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, అర్చక బృందం నవీన్‌చార్యులు, నరసింహచార్యులు, తివారి ఆధ్వర్యంలో పద్మావతి దేవి కల్యాణోత్సవాన్ని వేదమంత్రోచ్ఛరణలతో జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, అప్పగింతల ఘట్టాలను అత్యంత వైభవంగా చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, కొర్త చంద్రారెడ్డి ఉన్నారు.

నర్సింగ్ ఆఫీసర్ల స్వచ్ఛంద రక్తదాన శిబిరం

- మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు



అంతర్జాతీయ నర్సు దినోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తున్న సిబ్బంది

కందనూలు, మే 9 (ఆంధ్రజ్యోతి) : మే 12న అంతర్జాతీయ నర్సు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. రక్తదాన శిబిరాన్ని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హనుమంతురావు(59) పలుమార్లు రక్తాన్ని స్వయంగా ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రక్తదానం చేయడంతో వారిలో నూతన ఉత్తేజం ఏర్పడుతుందని, రక్తకణాలు తిరిగి పునరుత్పత్తి అవుతుందన్నారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రస్తుత పరిస్థితులను అనుసరించి రక్త నిల్వలను అధిక మొత్తంలో సేకరించి ఉంచాలని తెలియజేశారు. అవసరమైతే సైనికులకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు జానకిదేవి, కార్యదర్శి ఎం.ఆనంద్, జోన్ సేవన్ ప్రెసిడెంట్ మన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. శిబిరంలో 40మంది నర్సింగ్ ఆఫీసర్లు, 10మంది ఇతరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సి.హనుమంతురావు, డాక్టర్ ప్రశాంత్, అజీమ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.రోహిత్, డాక్టర్ అనిత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నిర్మల, అమృత, పద్మ, సునీత, నర్సింగ్ ఆఫీసర్లు మన్మోహన్‌రెడ్డి, రామాంజనేయులు, హరికృష్ణ, రాజశేఖర్, రాజు, మహేష్, పుష్పలత, చెన్నకేశవులు, ఉమాదేవి, సరస్వతి, జ్ఞానేశ్వరి, సువేద, రేవతి, కవిత, కిరణ్, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నిషియన్లు ఆంజనేయులు, ఫయాజ్, షాకీర్, పి.రామకృష్ణ, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జ్ టి.యాదగిరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భారత జవాన్లకు మద్దతుగా మద్దిమడుగులో పూజలు


హోమం చేపడుతున్న అర్చకులు, పాలక మండలి చైర్మన్, సభ్యులు

పదర, మే 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి సన్నిధిలో భారత జవాన్‌లకు (ఆపరేషన్ సిందూర్) మద్దతుగా శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, చైర్మన్ డి.రాములు నాయక్ ఆధ్వర్యంలో మూల విరాట్‌కు మహాకుంభాభిషేకం చేసి, పంచముఖ మంగళహారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో హోమం చేశారు. అనంతరం గర్భగుడికి ఎదురుగా ఉన్న అగ్నిగుండం వద్ద బాపూజీ సక్తంలో మలీజ అనే ప్రత్యేక నైవేద్యంతో పాటు నెయ్యి, కుడుకలు, బెల్లం తదితర పూజ సామగ్రితో పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు చేసినట్లు ఆలయ అర్చకులు త్రిపాఠీ శాస్త్రి, వేదవ్యాసు తెలిపారు.

చెంచుపెంటల్లో సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి నసీం సుల్తానా



చెంచుపెంటలో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి నసీం సుల్తానా

అచ్చంపేట/ టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : చెంచుపెంటల్లో ఉన్న ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి నసీం సుల్తానా అన్నారు. శుక్రవారం లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ మల్లాపూర్, పెంటల్లో లీగల్ అవగాహన క్యాంపు నిర్వహించారు. చెంచుపెంటలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి కోసం చేతిపంపుతో పాటు బావి కావాలని, వీధిలైట్ల సమస్య ఉందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పాపూర్ పెంట సమీపంలో ఒక చెక్‌డ్యాం మంజూరైందని, ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరైందని, తెలిపారు. చెంచుపెంటల్లో ఇప్పటికీ ఆధార్ కార్డులు లేవని, పెన్షన్లు రావడం లేదని, రేషన్ కార్డులు లేని వారికి వెంటనే మంజూరు చేసేలా చూడాలని లింగాల తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అచ్చంపేట సీఐ రవీందర్, ఎస్‌ఐ వెంకటేశ్వర్‌గౌడ్, ఫారెస్టు రేంజ్ అధికారి దేవ, లింగాల, అమ్రాబాద్ తహసీల్దార్లు పాండునాయక్, శైలేంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం కావాలి

జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా చూడాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా సెక్రెటరీ నసీం సుల్తానా అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలసదన్‌ను జూనియర్ సివిల్ న్యాయాధికారి జడ కావ్యతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలసదన్‌లోని డార్మెటరీ రూములను, వంటగదితో పరిసరాలను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కోర్టు ప్రాగణంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలని చర్యలు తీసుకోవాలిన పోలీస్ అధికారులకు సూచించారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్‌ఐలు రమేష్, ఇందిరా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో 89 మంది ఉద్యోగుల బదిలీ

మహబూబ్‌నగర్ న్యూటౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని పది ఆర్టీసీ డిపోల్లో పని చేస్తున్న కండక్టర్లు, డ్రైవర్లు 89 మందికి శుక్రవారం సాధారణ బదిలీలు చేసినట్లు ఆర్ఎం సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బదిలీల్లో మెడికల్, రిక్వెస్ట్ బదిలీలు కూడా ఉన్నాయని, చాలా కాలంగా ఒకే డిపోలో పని చేస్తున్న డ్రైవర్, కండక్టర్‌లను ఇతర డిపోలుకు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు వరి గడ్డి దగ్ధం


కాలిపోతున్న గడ్డివాములు

కృష్ణ, మే 9 (ఆంధ్రజ్యోతి): ప్రమాద వశాత్తు రెండు గడ్డివా ములు దగ్ధమైన సంఘ టన నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేం ద్రంలో శుక్రవారం మ ధ్యాహ్నం చోటు చేసు కుంది. రైతులు నాగేష్, మహేష్ తెలిపిన వివ రాల ప్రకారం.. పొలాల్లో వరి కోతలు కోసి తదనంతరం నిప్పు పెట్టగా వాటి నుంచి గాలికి నిప్పురవ్వలు పొలం పక్కన ఉన్న గడ్డివాములకు వ్యాపించాయి. దీంతో ఒ క్కసారిగా నిప్పులు చెలరేగడంతో గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. అలాగే పక్కన విద్యుత్ స్తంభంపై ఉన్న వైరు కాలి రోడ్డుపై పడింది. యు వకులు, పాదచారులు గమనించి, జాగ్రత్త పడ్డారు. దాదాపు రూ.50 వేల విలువైన గడ్డి వాము కాలి బూడిదైనట్లు వారు వాపోయారు.

విద్యుదాఘాతంతో యువ రైతుకు తీవ్ర గాయాలు

అయిజ, మే 9 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో యువ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. ఆ వివరాలు.. జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన యువరైతు తిమ్మారెడ్డి శుక్రవారం పొలంలోని విద్యుత్ తీగలు సరిచేస్తున్న క్రమంలో కరెంటు సరఫరాకావటంతో చేతి వేళ్లు తెగిపడ్డాయి. పొట్టపై తీవ్రగాయాలయ్యాయి. గ్రామంలోని సబ్‌స్టేషన్ నుంచి సూపర్‌వైజర్ ద్వారా ఎల్‌సీ తీసుకుని విద్యుత్ నిలిపివేసి, తీగలు సరిచేయడానికి వెళ్లగా, అకస్మాత్తుగా కరెంటు సరఫరా అయ్యిందని తిమ్మారెడ్డి తెలిపారు. ప్రస్తుతం కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయమై అయిజ ఏఈ నరేందర్‌రెడ్డిని వివరణ కోరగా ఎల్‌సీ తీసుకున్నట్లు తమదృష్టికి రాలేదన్నారు.

యువతి అదృశ్యం... కేసు నమోదు

ఊర్కొండ, మే 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, ఊర్కొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదృశ్యం అయ్యింది. ఊర్కొండ ఎస్‌ఐ కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రా మానికి చెందిన యువతి (20) గురువారం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సాగునీరు పారేదెలా?

- ఉమ్మడి పాలమూరులో అస్తవ్యస్తంగా కాలువలు
- సంవత్సరాల తరబడి మరమ్మతులు కరువు
- శిథిలావస్థకు చేరిన తూములు
- లైనింగ్ లేక వృథా అవుతున్న సాగునీరు

కాలువలు ఇలా ఉంటే పంటలకు సాగునీరు ఎలా అందుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల తరబడి మరమ్మతులు లేక లైనింగ్ దెబ్బతిని కాలువలకు తరుచూ కాలువలకు గండ్లు పడుతున్నాయి. పూడిక పేరుకుపోవడం, జమ్ము, పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఏపుగా పెరగడంతో సాగునీరు ముందుకు సాగడం కష్టంగా మారింది. దీంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం గగనంగా మారింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు, రిజర్వాయర్ల కాలువలను 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం విజిట్ చేసి, సమస్యలను గుర్తించింది. వివరాలిలా ఉన్నాయి.

- నెట్‌వర్క్(ఆంధ్రజ్యోతి)



చిన్నచింతకుంట మండలంలోని మద్దూరు కాలువకు పడిన గండి

కొల్లాపూర్, మే 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కాలువద్వారా ఆయకట్టుకు సాగునీరు సక్రమంగా అందడం లేదు. ఎల్లూరు రిజర్వాయర్, సింగోటం శ్రీవారి సముద్రం, జొన్నలబొగుడ రిజర్వాయర్ల కింద సాగునీటి కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. కాలువలకు లైనింగ్ లేకపోవడంతో దెబ్బ తింటున్నాయి. మట్టి కూలిపడి కాలువలు పూడుకుపోతున్నాయి. దీనికి తోడు ఏపుగా జమ్ము పెరగడంతో పొలాలకు సాగునీరు అందడం కష్టంగా మారింది. దీంతో ప్రతి ఏడాది రైతులే స్వయంగా డబ్బు ఖర్చు చేసి, కాలువల్లో జమ్మును తొలగించుకుంటున్నారు.

● పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్మలాపురం శివారు లో కెఎల్ఐ కాలువలో పెరిగిన జమ్మును ఉపాధి హామీ పను ల్లో భాగంగా తొలగిస్తున్నారు.

● కోడేరు మండల పరిధిలోని నాగులపల్లి శివారు లోని కాలువ జమ్ము, పిచ్చి మొక్కలతో నిండిపోవ డంతో సాగునీరు పారని పరిస్థితి నెల కొన్నది.

● సింగోటం శ్రీవారి సముద్రం నుంచి పొలాలకు సాగునీరు సక్రమంగా పారడం లేదు. కొల్లాపూర్ మండలం, రామాపురం గ్రామ శివారులోని కాలువలో జమ్ము పేరుకుపోయింది.

చివరి ఆయకట్టుకు అందని సాగునీరు


మిడ్జిల్ మండల పరిధిలోని మన్ననూర్ వద్ద కాల్వలో ఏపుగా పెరిగిన గడ్డి

మహబూబ్‌నగర్ (ఆంధ్రజ్యోతి) మే 9 : మహబూబ్‌నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండల పరిధిలోని లాల్కోట శివారులో ఉన్న కోయిల్‌సాగర్ కుడి కాలువలో జమ్మూ, పిచ్చి మొక్కలు పెరిగాయి. దింతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. పర్ధీపూర్ రిజర్వాయర్ నుంచి కద్లాల్ మీదుగా ఉన్న కాలువలో, చిన్నచింతకుంట నుంచి మద్దూర్ వరకు జమ్ము పేరుకుపోయింది. దీంతో నీరు అక్కడే నిలిచిపోతోంది. మూడేళ్ళుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. దీంతో వర్షాకాలంలో పంటలు ఎలా సాగు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

● మిడ్జిల్ మండలంలోని మన్ననూర్ శివారులో ఉన్న ప్రధాన కాలువ పనులు పూర్తి కాలేదు. ఆయ్యవారిపల్లి, వెలుగొమ్ముల, కొత్తూర్ గ్రామాలకు సాగునీరందించే డీ-46 కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయి, పిల్ల కాలువలను తవ్వకుండా పెండింగ్‌లో ఉంచారు. కొద్ది దూరం తవ్వి వదిలేయడంతో కాలువలో గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి.

● దేవరకద్ర మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువకు గత కొన్నేళ్లుగా మరమ్మతులు చేపట్ట లేదు. దీంతో కాల్వ పూర్తిగా దెబ్బతిన్నది. ముళ్ల పొదలు ఏపుగా పెరగడంతో సాగునీరు ముందుకు పారే పరిస్థితి లేదు. దీంతో పాటు తూములు శిథిలావస్థకు చేరడం స మస్యగా మారింది. కాల్వలకు లైనింగ్ లేకపోవడంతో సాగునీరు వృథా అవుతోంది.


కొల్లాపూర్ మండలం, రామాపురం శివారులో ఎంజీఎల్ఐ కాలువలో పెరిగిన జమ్ము, పిచ్చి మొక్కలు

శ్రీరంగాపూర్‌లో 39.3 డిగ్రీల ఉష్ణోగ్రత



వనపర్తి అర్బన్/గద్వాల/నారాయణపేట, మే 9 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రత కొనసాగుతోంది. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్‌లో 39.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గట్టులో 39.7, అలంపూర్‌లో 39.5, గద్వాలలో 39.2, అయిజలో 39 డిగ్రీలు నమోదైంది. కనిష్ఠ ఉష్ణోగ్రత 23.8 డిగ్రీలు నమోదైంది. వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్‌లో 39.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అత్యల్పంగా రేవల్లి మండలంలో 22.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠం 38.6, కనిష్ఠం 25.6 డిగ్రీలు, నారాయణపేట జిల్లాలో గరిష్ఠం 36 డిగ్రీలు, కనిష్ఠం 26 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో గరిష్ఠం 37 డిగ్రీలు, కనిష్ఠం 26 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

సంగంబండ కాలువలు అస్తవ్యస్తం

నారాయణపేట/మక్తల్ రూరల్/ కృష్ణ/ ధన్వాడ/ మరికల్/ నర్వ, మే 9 (ఆంధ్రజ్యోతి) : నారాయణ పేట జిల్లాలోని సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ల కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. జిల్లాలోని చిట్టెం నర్సిరెడ్డి సంగం బండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ప్రధానంగా నాలుగు కాలువలు ఉన్నా యి. కుడి హైలెవల్ కెనాల్ ద్వారా మగ నూర్, మక్తల్ మండలాల పరిధిలో 18,400 ఎకరాలకు సాగునీరు అందుతోంది. కాలువలో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. కుడి లోలెవల్ కెనాల్ ద్వారా మాగనూర్ మండలంలో 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఎడమ హైలెవల్ కాలువ ద్వారా మక్తల్, అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో 30 వేల ఎకరాలకు, లోలెవ ల్ కాలువ ద్వారా మక్తల్, మాగనూర్ మండలాల్లో 5,900 ఎకరాలకు సాగునీరు అందుతుంది. సంగంబండ రిజర్వాయర్ నుంచి 107 చెరువులను నింపుతారు. లెఫ్ట్ హైలెవల్, లో లెవల్, రైట్ హైలెవల్, లోలెవల్ కాల్వల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందిస్తారు. ప్రస్తుతం సంగంబడ గ్రావిటీ కెనాల్‌లో మక్తల్ సమీపంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగాయి. సంగంబండ రిజర్వాయర్ ఎనిమిదవ గేటు లీకేజీతో నీరు వృథా అవుతోంది. సంగబండ లెఫ్ట్, రైట్, హై, లో లెవల్ కాల్వల్లోనూ పిచ్చిమొక్కలు, జమ్ము పెరగడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందం లేదు. లెఫ్ట్ లోలెవల్ కాలువ కు సీసీ లైనింగ్ పనులు పూర్తి కాలేదు. దీంతో వర్షాకా లంలో వరద ఉధృతి అధికమై తే కాల్వలకు గండ్లు పడే ప్రమాదం ఉంది. అలాగే భూత్పూర్ రిజర్వాయర్ కింద ఎడ మ కాలువ 32 కిలోమీటర్లు, కుడి కాలువ 15 కిలో మీటర్ల పొడవు ఉంది. మక్తల్, నర్వ, అమరచింత, ఆత్మకూర్ మండలాలకు సాగు నీరం దించే ఎడమ, కుడి ప్రధాన కాలువల్లో పూడిక పేరుకుపోవడం, జమ్ము, కంపచె ట్లు అధికంగా మొలవడంతో నీటి ప్రవా హం సక్రమంగా సాగడం లేదు.

● మాగనూర్ మండలంలో హైలెవల్ కుడి కాలువలో కొంత మేర పిచ్చి మొక్కలను తొలగించారు. కృష్ణ మండల పరిధిలోని కాలువల్లో జమ్ము, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి.

● కోయిల్‌సాగర్ కుడి ప్రధాన కాలువలో గోటూర్, కొండ్రెంపల్లి వద్ద పిచ్చిమొక్కలను తొలగించారు. కానీ పిల్ల కాలువల్లో పూడిక తీయకపోవడం, కంప చెట్లను తొలగించకపోవడంతో అస్తవ్యస్తంగా మారాయి.

● కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ 26 కిలోమీటర్లకు గాను, 12 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తి చేశారు. ఇంకా 14 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. అలాగే 16, 17, 18, 19 మెయిన్ డిస్ట్రిబ్యూటర్లను పునర్నిర్మించాలని ఆయకట్టు రైతులు ఇటీవల ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. సంగంబండ కాలువలో పూడిక నిండి పోయింది. పిచ్చిమొ క్కలు ఏపుగా పెరిగాయి.


లైనింగ్ లేని సంగబండ లెఫ్ట్ లోలెవల్ కాలువ

అసంపూర్తి పనులతో అవస్థలు

● కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరిన కాలువలు ● ప్రతీ ఏటా డీ-8 కాలువలకు గండ్లు


కంబాలాపూర్ గ్రామ శివారులోని సాగునీటి కాలువలో ఏపుగా పెరిగిన జమ్ము, పిచ్చి మొక్కలు

వనపర్తి, మే 9 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లాలో సాగునీటి కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించేందుకు ఏడేళ్ల క్రితం చేపట్టిన డీ-8 కాలువ పనులు నేటికీ పూర్తి కాలేదు. దీంతో పంటలకు సాగునీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రతీ ఏటా కాలువలో నీటి ఉధృతి అధికంగా ఉన్నప్పుడు గండ్లు పడి పంటలు నీట మునుగుతున్నాయి.

● పాన్‌గల్ మండలంలో భీమా కాలువ ప్రధాన కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలో జమ్ము పెరగడంతో నీరు ముందుకు పారడం లేదు. అక్కడక్కడ లైనింగ్ దెబ్బతినడంతో నీరు వృథా అవుతోంది. గత వానకాలంలో తెల్లరాళ్లపల్లి తండా చివరి ఆయకట్టు వద్ద కేఎల్ఐ డీ-81 కాలువ తెగి 20 ఎకరాల్లో పంట నీట మునిగిపోయింది. మండలంలోని మహ్మదాపురం వద్ద భీమా కెనాల్ డిస్ట్రిబ్యూటరీ 18, 19 పరిధిలో రాయినిపల్లి చెరువు వరకు కాలువ పనులను 10 సంవత్సరాల క్రితం మొదలు పెట్టారు. కానీ పూర్తి చేయకపోవడంతో వర్షాకాలంలో సాగునీరు కాలువపైకి ఎక్కి పారుతోంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో పంటలు నీట మునుగుతున్నాయి.

● పెబ్బేరు మండలంలో జూరాల నుంచి గోపాల దిన్నె రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన కాలువలో పెబ్బేరు మునిసిపాలిటీ సమీపంలో మత్స్య కళాశాలకు వెళ్లే బ్రిడ్జి దగ్గర పెద్ద రాళ్లను అడ్డంగా పెట్టారు. దీంతో దిగువన ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. అదే విధంగా జూరాల ప్రధాన కాలువ నుంచి డీ-19 కాలువలో ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లతో దిగువన ఉన్న బున్యాదిపురం తదితర గ్రామాల పరిధిలో నీరు పారడం లేదు. పలు చోట్ల లైనింగ్ దెబ్బతిన్నది. వీపనగండ్ల మండలంలో జూరాల 18వ డిస్ట్రిబ్యూటరీ సమీపంలో ప్రధాన కాలువ లైనింగ్ దెబ్బతిన్నది.

● వీపనగండ్ల వెలగొండ మధ్య మూడు, నాలుగు చోట్ల ప్రధాన కాలువ శిథిలావస్థకు చేరింది. ఖిల్లాఘణపూర్ మండలంలో ప్రధాన రహదారి పక్కన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువల్లో మట్టి పోస్తుండటం సమస్యగా మారింది. దొంతికుంట తండా శివారులో రహదారి పక్కనే ఉండే పెద్ద కాలువలు కబ్జాకు గురవుతున్నాయి.

● ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న డీ6 కాలువ లైనింగ్ ధ్వంసమైంది. దీంతో నీరు కాలువ పైకి ఎక్కి పారడంతో పంటలు నీట మునిగిపోతున్నాయి. కాలువ లైనింగ్ వరద ఉధృతితో పూర్తిగా దెబ్బతిన్నది. కానీ నేటి వరకు మరమ్మతు చేయలేదు. కొత్తకోట మండలంలోని రామన్‌పాడు, జూరాల, భీమా కాలువలు జమ్ము, చెత్త చెదారంతో నిండిపోయాయి. దీంతో నీరు పూర్తి స్థాయిలో పారక చివరి ఆయకట్టు రైతుల మధ్య వాగ్వాదాలు జరుగుతున్నాయి.

● అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువలో పూడిక పే రుకుపోయింది. ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్న అమరచింత ఎత్తిపోతల కాలువల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. భూత్పూర్ రిజర్వాయర్ నుంచి అమరచింత, ఆత్మకూరు పెద్ద చెరువులకు వచ్చే భీమా కాలువల్లోనూ జమ్ము ఏపుగా పెరిగింది.

రాతి గోడను తొలగించాలి



జూరాల ప్రధాన కాలువలో సాగునీరు దిగువకు పారకుండా పెద్ద రాళ్లతో అడ్డంగా గోడ కట్టారు. కాలువ దిగువన మాకు 11 ఎకరాల భూమి ఉంది. సాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. డీ-19 కాలువలో చెట్లు ఏపుగా పెరిగి సాగునీరు పారడం లేదు. కాలువ దిగువన మాకు 7 ఎకరాల భూమి ఉంది. కొన్ని చోట్ల సిమెంట్ లైనింగ్ పగిలిపోవడంతో కాలువ కట్ట తెగిపోయింది. అధికారులు స్పందించి కాలువలోని రాతిగోడను తొలగించాలి.

- వల్లపు రెడ్డి మురళీధర్ రెడ్డి, రైతు, పెబ్బేరు

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి




ఎడమ కాలువకు అనుసంధానంగా డీ-6 ఉంది. దాదాపు ఏడు గ్రామాల పరిధిలో 10 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 2005లో కాలువకు లైనింగ్ చేశారు. కానీ వరద ఉధృతితో దెబ్బతిన్నది. 2023లో మరమ్మతు చేపట్టాల్సి ఉన్నా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు ముందుకు సాగడం లలేదు. కాలువలకు నీరు వదిలేందుకు మరో రెండు నెలల సమయం ఉంది. కాబట్టి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టి, సకాంలో పూర్తి చేయాలి.

- రాములు, ఆత్మకూరు మండలం, గుంటిపల్లి


పెబ్బేరు చెలిమిల్ల దగ్గర డీ19 కాలువలో ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు


పాన్‌గల్ మండలంలో డిస్ట్రిబ్యూటరీ 18, 19 కాలువ పనులను పూర్తి చేయకపోవడంతో ఎక్కి పారుతున్న నీరు (ఫైల్)

నిండా పూడిక.. ఏపుగా కంపచెట్లు


లైనింగ్ దెబ్బతిన్న ఆర్డీఎస్ కాలువ

గద్వాల, మే 9 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జి ల్లాలోని ప్రధాన ప్రాజెక్టుల కాలువల పరిస్థితి అధ్వానంగా తయారయ్యింది. ఏళ్ల తరబడి మరమ్మతులు లేక లైనింగు లు దెబ్బతిన్నాయి. పూడిక పేరుకుపోయింది. కంపచెట్లు, జమ్ము ఏపుగా పెరిగింది. డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. జూరాల ప్రాజెక్టు కుడి కాలువ లైనింగ్ అక్కడక్కడ దెబ్బతిన్నది. నాలుగేళ్ల క్రితం పూడిక తీసి నా, లైనింగ్ మరమ్మతులు చేపట్టలేదు. డిస్ట్రిబ్యూటరీ కా లువల్లో ఏళ్ల తరబడి పూడికను తొలగించడం లేదు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు సక్రమంగా పా రడం లేదు. దీంతో రైతులే అప్పుడప్పుడు కాలువల్లో మొలిచిన కంప, జమ్మును తొలగించుకుంటున్నారు.

ఆర్డీఎస్ పరిస్థితి మరింత అధ్వానం

ఆర్డీఎస్ కాలువ పరిస్థితి మరింత అధ్వానంగా తయార య్యింది. రాష్ట్ర సరిహద్దులోని 12ఏ డిస్ట్రిబ్యూటరీ నుంచి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం వరకు చాలా ప్రాంతాల్లో లైనింగ్ దెబ్బతిన్నది. 15 ఏళ్లుగా మరమ్మతు జరగడం లేదు. పిచ్చి మొక్కలు పెరగడం, పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ముందుకు సాగక కాలువలు తెగిన సందర్భాలు న్నాయి. చివరి ఆయకట్టుకు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల్లోనూ పూడిక పేరు కుపోయింది. గతంలో గ్రామాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు.

తెగిపోతున్న తుమ్మిళ్ల కాలువ

ఆర్డీఎస్‌కు అనుబంధంగా నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కాలువకు డిస్ట్రిబ్యూటరీ - 23 నుంచి చాలా చోట్ల లైనింగ్ దెబ్బతిన్నది. పూడిక పేరుకుపోవడంతో నీరు పారక తరుచూ తెగిపోతో ంది. డిస్ట్రిబ్యూటరీ గేట్లు దెబ్బతినడంతో నీరు వృథాగా పోతోంది. కానీ ఇప్పటి వరకు మరమ్మతులు చేయడం లేదు. మానవపాడు పరిధిలోని 29, 30, అలంపూర్ పరిధిలో 40, 41 డిస్ట్రిబ్యూటరీల పరిస్థితి కూడా ఆలాగే ఉంది. లైనింగ్ దెబ్బతినడం, షట్టర్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో నీరు వృథాగా పోతోంది. దీంతో ప్రతీ ఏడాది కాలువల్లో కంపచెట్లను రైతులే తొలగించుకుంటున్నారు.

నెట్టెంపాడు కాలువలకు లైనింగ్‌లు లేవు

నెట్టెంపాడు ప్రాజక్టు పరిధిలోని కాలువలకు లైనింగ్‌లు లేక నీటి పారుదల సక్రమంగా సాగడం లేదు. 105వ ప్యాకేజీ కాలువలో జమ్ము పేరుకుపోయింది. పూడిక పేరుకోవడంతో పాటు కంపచెట్లు ఏపుగా పెరిగాయి. గూడెందొడ్డి రిజర్వాయర్ కాలువ పరిస్థితి కూడ అదే విధంగా ఉంది. రెండేళ్ల క్రితం కాలువ తెగిపోయింది. 107 ప్యాకేజీ కాలువకు ఇప్పటివరకు లైనింగ్ లేదు. బల్గెర వద్ద కాలువకు గండిపడి నీరు వృథా అవుతోంది. పిల్ల కాలువలు ఏర్పాటు చేయలేదు.

మరమ్మతులు చేయడం లేదు



ఆర్డీఎస్ కాలువకు మరమ్మతు చేపట్టడం లేదు. కాలువలో పూడిక పేరుకుపోయి, కంపచెట్లు మొలిచాయి. డిస్ట్రిబ్యూటరీలకు షెట్లర్లు లేక నీరు వృథా అవుతోంది. వెంటనే మరమ్మతులు చేపట్టి కాలువలను బాగు చేయాలి. వేసవి ముగిసే నాటికి పనులు పూర్తి చేయాలి.

- సురేశ్, రైతు, వడ్డేపల్లి


ఆర్డీఎస్ కాలువలో పేరుకుపోయిన సిల్ట్, మొలిచిన కంపచెట్లు

న్యూస్ బాక్స్

తాడూరు మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మర్రి

తాడూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తుమ్మలసూగురు గ్రామంలో వారం రోజుల క్రితం పిండిగిర్ని నడుపుతూ విద్యుదాఘాతానికి గురై తల్లీకొడుకు మృతి చెందిన ఘటనకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం తాడూరులో బీఆర్ఎస్ మండల నాయకులు పర్వతాలు కూతురు వివాహ శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

వంగూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి పండిత్‌రావు రాజీనామా చేశారు. శుక్రవారం మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో శ్రమపడి పని చేశానని, ఇప్పుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ పార్టీ కార్యకర్తల సమావేశంలో తనను దూషించి మాట్లాడి అవమానించిన కారణంగా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వెల్దండ, మే 9 (ఆంధ్రజ్యోతి) : రాఘాయిపల్లి గ్రామానికి చెందిన రాయకంటి గిరి రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 60వేల చెక్కును బాధితుడికి శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ అనిల్‌కుమార్, నాయకులు చల్ల మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, చంద్రమోహన్‌రెడ్డి, జోగయ్య, పవన్‌కుమార్‌రెడ్డి, కొండల్‌యాదవ్, ఆనందు, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, రాజు, రవి, గణేష్ తదితరులు ఉన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

తిమ్మాజిపేట, మే 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రతీ పౌరునికి ఆధార్‌తో గుర్తింపు వచ్చినట్లుగా రైతుకు 11నెంబర్లతో విశిష్ట సంఖ్యను కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. భూమి ఉన్న రైతులు భూములకు సంబంధించిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తున్నట్లు తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు.

గుర్తింపు కార్డు పొందాలి

చారకొండ, మే 9 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని ఏఈవో వంశీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు గుర్తింపు కార్డు కోసం మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని సిరసనగండ్లలో చేపట్టారు.

నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు

- డీసీసీ ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్

అచ్చంపేటటౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలన్నదే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇందిరమ్మ ఇళ్లు పేదలకు అందడంలేదని మాట్లాడడం సరికాదన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నదే ఎమ్మెల్యే ఆలోచన, ఇష్టం వచ్చినట్లు లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని గువ్వలనుద్దేశించి అన్నారు. గ్రామాలలో గుడిసెలు ఉన్న ప్రతీ ఒక్కరికి పక్కా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

కోడేరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జనంపల్లి, పసుపుల తదితర గ్రామాల్లో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కుప్పలుగా రాశులు పోసుకొని ఉన్నామని, వాటిని కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు వెంకటయ్య, బాలయ్య, రవీందర్‌రెడ్డి, లక్ష్మయ్య, చిట్టెమ్మ, అలివేల తదితరులు అధికారులను కోరారు.

కొలతల ప్రకారం పని చేయాలి

అచ్చంపేట రూరల్, మే 9 (ఆంధ్రజ్యోతి) : కొలతల ప్రకారం పని చేస్తే కనీస వేతనం వస్తుందని అచ్చంపేట మండల ఉపాధి అదనపు ప్రోగ్రాం అధికారి సుదర్శన్‌గౌడ్ కూలీలకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎద్దమిట్టతండాలో ఉపాధిహామీ పనులను ఏపీవో పర్యవేక్షించారు. వాలుకట్టలు, ల్యాండ్ లెవలింగ్ పనులు పర్యవేక్షించి కూలీల హాజరును పరిశీలించారు. టీఏ బాలస్వామి, ఎఫ్ఏ రవిలు ఉన్నారు.

ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

పెంట్లవెల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి దరఖాస్తుల స్వీకరణ ముగిసిందని పెంట్లవెల్లి తహసీల్దార్ విజయసింహ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాన్ని భూ భారతిలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. అయిదు రోజులుగా 8 రెవెన్యూ గ్రామాల నుంచి భూ సమస్యలపై దర ఖాస్తులు స్వీకరించామని, మొత్తం దరఖాస్తులు 817 వచ్చాయని వారు పేర్కొన్నారు. ఇప్పుడు దరఖాస్తు పెట్టుకోని వారు జూన్‌లో పెట్టుకోవాలన్నారు.

భానుడి భగ భగ


పెద్దకొత్తపల్లిలో నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న బస్టాండ్ చౌరస్తా

- 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- రాత్రి చల్లగా, మధ్యాహ్నం ఉక్కపోత
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

పెద్దకొత్తపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : పగలు ఎండ, రాత్రి ఉక్కపోతతో వాతావరణంలో పెను మార్పులు రావడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మే నెలలో ఎండలు మండిపో తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పగలంతా ఎండతో సతమతమవుతుం టే రాత్రి ఉక్కపోతతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రుల పాలవుతు న్నారు. ఒక పక్క ఎండ వేడిమికి మరో పక్క ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడుతూ అనారోగ్యాల పాలవుతున్నారు. పగల ఉష్ణోగ్రత 40డిగ్రీలపై నమోదవుతుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఉదయం 10గంటల దాటితే రోడ్డు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. ఎండల నుంచి రక్షణకు శీతల పానియాలను సేవిస్తూ సేద తీరుతున్నారు.

● వ్యవసాయంపై భారం : మండుతున్న ఎండలతో వ్యవసాయదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలకు భయపడి రైతులు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్లడం లేదు. దీంతో కూరగాయలు వంటి పంటలు వృథాగా పోతున్నాయిని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీల రేట్లు అధికంగా చెల్లించిన పనులకు రావడానికి జంకుతున్నారు.

● ఆరోగ్యంపై ప్రభావం : పగలంతా ఎండగా ఉండి రాత్రి ఓ పక్క ఉక్కపోతతో మరో పక్క వేడి గాలి వీస్తుండడంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో చిన్న పిల్లలు వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారు.

● ప్రయాణికుల పాట్లు : వేసవిలో ఎండలు మండిపోతుండడంతో దూరం ప్రయాణం చేసే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండ వేడికి బస్సుల్లో, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు.

● శీతల పానియాలకు పెరిగిన గిరాకీ : ఎండ నుంచి ఉపశమనం పొందడం కోసం శీతలపానియాలు సేవిస్తూ సేద తీర్చుకుంటున్నారు. దీంతో శీతల పానియాలకు గిరాకీ బాగా పెరిగింది. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సైతం శీతలపానియాలు లభిస్తుండడంతో మజ్జిగ, కొబ్బరి బోండాలు, నిమ్మసోడా, నిమ్మలెమన్ వంటి పానియాలు సేవిస్తూ ఎండ నుంచి ఉపశమనం పొందుతున్నారు.


శీతల పానియాలు తాగుతున్న ప్రజలు

శీతల పానియాలతో ఉపశమనం



పగలు ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగడంతో ఉదయం 11గంటలు దాటితే ఇంటి నుంచి బయటకు పోవడానికి భయంగా ఉంది. ఎండ నుంచి రక్షణ కోసం శీతలపానియాలు సేవిస్తూ ఉపశమనం పొందుతున్నారు. ఎండలను తలుచుకుంటేనే భయం వేస్తోంది. ఇంటి నుంచి కాలు బయటికి పెట్టాలంటేనే భయంగా ఉంది.

- పుట్ట ఆంజనేయులు, పెద్దకొత్తపల్లి

జాగ్రత్తలు పాటించాలి



ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వ్యవసాయ కూలీలు, వ్యవసాయదారులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఎక్కువ. వ్యవసాయదారులు పొలం పనులు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నంలోపే పూర్తయ్యే విధంగా చూసుకోవాలి. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఎండలో తిరిగి వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి. వసవిలో నీటిని ఎక్కువగా త్రాగాలి.

- డాక్టర్ నారాయణస్వామి, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, పెద్దకొత్తపల్లి

జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత


మృతి చెందిన జర్నలిస్టు ఇస్మాయిల్ సతీమణి షాహీన్‌కు రూ.లక్ష చెక్కును అందజేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : కొన్నాళ్ల క్రితం అనారోగ్యంతో పెద్దకొత్తపల్లి మండలం మన తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ ఇస్మాయిల్ మృతి చెందిన విషయం తెలిసిందే. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమనిధి నుంచి రూ.లక్ష చెక్కును మృతి చెందిన జర్నలిస్టు ఇస్మాయిల్ సతీమణి షాహీన్‌కు ఆర్థిక సహాయాన్ని మీడియా అకాడమీ ఆడిటోరియంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌లీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ శుక్రవారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్, జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి : సీపీఎం

నాగర్‌కర్నూల్ టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం దుర్మార్గమని, వాటిని వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని, వారు ఆ పార్టీ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని, అన్నారు. ప్రభుత్వంస్పందించి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇళ్ల మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణయ్య, దేశరాజ్, నరసింహ, కృష్ణ, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల



పాలమూరు యూనివర్సిటీలో పాలెం డిగ్రీ కళాశాల రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేస్తున్న రిజిస్ట్రార్, ప్రొఫెసర్ రమేష్ బాబు, ఎగ్జామినేషన్ కంట్రోలర్ రాజ్‌కుమార్

బిజినేపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : మండలం పాలెంలోని శ్రీవేంకటేశ్వర (ఎస్వీ) ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అ టానమస్ డిగ్రీ కళాశాల మొదటి సం వత్సరం విద్యార్థుల రెండవ సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం కళాశాల ప్రిన్సి పాల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పి.రాములు, పాలమూర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డాక్టర్ కె.రాజ్‌కుమార్, అడిషనల్ కంట్రోలర్ శాంతిప్రియ, అనురాధ రెడ్డిలతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ రెండవ సెమిస్టర్‌లో 43 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులు ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూ చించారు. ఫలితాలను విడుదల చేసిన వారిలో కళాశాల అడిషనల్ కంట్రోలర్ శివ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందం నాగరాజు, డాక్టర్ సుష్మ, వెంకటేష్, యాదగిరి, కవిత తదితరులు ఉన్నారు.

జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలి

కొల్లాపూర్, మే 9 (ఆంధ్రజ్యోతి) : నిన్నటి రాత్రి పాకిస్థాన్ - భారత్ మధ్య జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండా శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళి నాయక్‌ను ప్రభుత్వాలు ఆదుకోవాలని పీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మన జాతి వీర సైనికుడు మురళి నాయక్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అండగా నిలిచి, రూ.10కోట్ల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.

బాధితుడికి చెక్కు పంపిణీ

పెద్దకొత్తపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చంద్రబంతండాకు చెందిన కేతావత్ హరిసింగ్‌నాయక్ గత సంవత్సరం వెన్నుపూస సమస్యతో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందాడు. చికిత్సకు అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధుల కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతావత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో దరఖాస్తు చేశారు. ఇందుకు గాను సీఎంఆర్ఎఫ్ కింద రూ.60 వేలు మంజూరు కాగా, ఈ చెక్కును శంకర్ నాయక్ శుక్రవారం బాధితుడికి అందజేశారు. కుడికిళ్ల మాజీ ఎంపీటీసీ సభ్యుడు శంకర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

పపెద్దకొత్తపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : మం డలంలోని సాతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఈనెల10, 11వ తేదీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ సంబురాలను నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు గోడల శేషయ్య, ఎస్.ఆంజనేయులు, ఏ.అర్జున్, దౌడ రాజు, చందు, దామోదర్, కిరణ్‌లు తెలి పారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 9వ తేదీ వరకు రూ.500లు ఎంట్రీ పీజు చెల్లించి తమ జట్టు పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, నాల్గవ బహుమతి రూ.5వేలు గెలుపొందిన క్రీడాకారుల జట్లకు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదు గా ప్రదానం చేస్తారని వారు తెలిపారు.

బడి ఈడు పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలి

తిమ్మాజిపేట, మే 9 (ఆంధ్రజ్యోతి) : బడి మానేసి బడి బయట తిరిగే బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని ఎంఈవో సత్యనారాయణ శెట్టి అన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చదువుకోవడం ద్వారా కలిగే లాభాలను తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణశెట్టి వివరిస్తూ అవగాహన కల్పించారు. సమావేశంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో బడిబాట

ఉప్పునుంతల, మే 9 (ఆంధ్రజ్యోతి) : ఉప్పునుంతలతో పాటు మండల పరిధిలోని తాడురు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పునుంతలలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో ఆధ్వర్యంలో బడిబాటపై ప్రధాన వీదుల్లో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా తాడురులో ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వం పాఠశాలలో చేర్పించాలని హెచ్ఎం శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామస్వామి, వెంకటేష్, చందన, సంగీత, నాయకులు అనంత రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాసులు తిరుపతయ్యగౌడ్, పర్వతాలు బ్రహ్మాచారి, కృష్ణయ్య ఉన్నారు.

సమ్మర్ క్యాంపు పరిశీలన

ఉప్పునుంతల, మే 9 (ఆంధ్రజ్యోతి) : ఉప్పునుంతల జడ్పీహెచ్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును గురువారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. విద్యార్థులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు,శ్యాంసుందర్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మార్చాలలో వేసవి శిక్షణాతరగతులు

కల్వకుర్తి, మే 9 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. శిబిరంలో కరాటే, నృత్యాలు, రింగ్‌బాల్, చెస్‌లతోపాటు డిజిటల్ క్లాసెస్ వివిధ రకాల ఆటల్లో శిక్షణనిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం.వెంకటరమణ తెలిపారు.

చదువుకు వయస్సు అడ్డంకి కాదు

చారకొండ, మే 9 (ఆంధ్రజ్యోతి) : చదువు నేర్చుకోవడానికి వయస్సు అడ్డంకి కాదని ఎంఈవో ఝాన్సీరాణి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం అక్షరాస్యత శాతాన్ని పెంచడం కోసం అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఆల్ ఇన్ సొసైటి (ఉల్లాస్) కార్యక్రమాన్ని ఎంఈవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో ఇసాక్ హుసేన్ హాజరయ్యారు. ఎంఈవో మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 10 తరగతి, ఇంటర్ చదవకుండా మధ్యలో నిలిపివేసిన విద్యార్థులు కల్వకుర్తిలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరి తమ చదువులను కొనసాగించాలని కోరారు. అనంతరం మండంలోని జూపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఎంపీవో వెంకటేష్, ఏపీఎం రాములు, పంచాయతీకార్యదర్శి శ్రావణ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, బాల్‌రాజు, పరంజ్యోతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మోసం : సీపీఎం

బల్మూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎం.శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో బల్మూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి రైతులు వరి తీసుకొచ్చి 15రోజులు అయినా కాంటా వేసే పరిస్థితి లేదని అన్నారు. ఏం జరిగినా రైతులే బాధ్యత వహించాలని చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎండి.లాల్ మహ్మద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : భారత దేశంలో అక్రమంగా నివసి స్తున్న పాకిస్తానీ యులను రాష్ట్రంలో గుర్తించి పంపిం చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దేవ సహాయంకు వినతిపత్రం అందజేశారు. నరేందర్ రావు మాట్లాడుతూపహల్గాంలో పాకిస్తాన్ జిహాదీ ఉగ్రవాదులు అమాయక భారత యాత్రికులను కిరాతకంగా కాల్చిచంపారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయులు ఏప్రిల్ చివరి నాటికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం ఆజ్ఞాపించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వెళ్లిపోకుండా నాగర్‌కర్నూల్ జిల్లాలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా నివసిస్తున్నారేమో గుర్తించేందుకు జిల్లా వ్యాప్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రఅధికార ప్రతినిధి దిలీపాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అతినారపు తిరుపతయ్య, నారేంద్రంగౌడ్, గుమ్మకొండ భూషయ్య, ప్రమోద్‌కుమార్, పిట్టల శ్రీరాములు, యశ్వంత్, ఎలిమె రాము, పర్వతాలు, భరత్‌రావు, బీజేవైఎం నాయకులు శివ, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ న్యాయాధికారి అపర్ణకు ఘన సన్మానం


న్యాయాధికారిగా ఎంపికైన అపర్ణను సన్మానిస్తున్న కొల్లాపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఉపనిషధ్వని, న్యాయవాదులు

కొల్లాపూర్, మే 9 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన అపర్ణ జూనియర్ సివిల్ న్యాయాధికారిగా ఎంపిక కావడంతో కొల్లాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమెను ఘనంగా సన్మానించారు. చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన అపర్ణ కొల్లాపూర్ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ ఇటీవల నిర్వహించిన పరీక్షలో జూనియర్ సివిల్ న్యాయాధికారిగా నియామకమైన సందర్భంగా కొల్లాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడి అధ్యక్షతన శుక్రవారం కోర్టు ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో న్యాయాధికారిగా ఎంపికైన అపర్ణను కొల్లాపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఉపనిషద్వని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వీవీ శ్రీనివాసరావు, ఉపేందర్, భాస్కర్ రెడ్డి, వసంత రెడ్డి, మధుసూదన్‌రావు, శివారెడ్డి, చిన్న కురుమయ్య, మనోహర్, నిరంజన్, మోహన్ లాల్, కురుమూర్తి, బాలస్వామి, రాఘవేంద్ర, రామలక్ష్మమ్మ, రాజు, మల్లయ్య, ఏపీపీ జుబేదా బేగం పాల్గొన్నారు.

ఎకో టూరిజం కోసం స్థల పరిశీలన


అమరగిరిలో స్థలం పరిశీలిస్తున్న ఆర్డీవో బన్సీలాల్, రేంజర్ చంద్రశేఖర్

కొల్లాపూర్, మే 9 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ మండల పరిధిలోని అమరగిరి గ్రామ శివారులో కృష్ణానది తీరాన ఎకోటూరిజం కోసం కావాల్సిన స్థలాన్ని శుక్రవారం రెవెన్యూ ఫారెస్టు శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. ఆర్డీవో బన్సీలాల్ కొల్లాపూర్ ఫారెస్టు రేంజర్ చంద్రశేఖర్ అమరగిరి గ్రామంలో కృష్ణానది తీరాన నడింతిప్పపై సర్వే నెంబర్ 44లో ఉన్న 13 ఎకరాల భూమిని ఎకో టూరిజం కోసం స్థల పరిశీలన చేశారు. రెవెన్యూ ఫారెస్టు అధికారులు వేర్వేరుగా తమ నివేదికలను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ భరత్, గిర్దావర్ జానయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ యువకులు మిద్దె రాఘవేంద్ర, భరత్, సాయి ఉన్నారు.

బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిని కోరిన కాలనీవాసులు


జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిని కలిసిన బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ సభ్యులు

నాగర్‌కర్నూల్ టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డిని కలిశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టుకుని పేదలు నివాసముంటున్న బీసీ కాలనీలో ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో పాటు సీసీరోడ్లు, మిషన్ భాగీరథ నీళ్లు, విద్యుత్ సరఫరా సక్రమంగాలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాస్, కె.గీత, కాలనీ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రమేష్, సభ్యులు నిరంజన్, భరత్,నరసింహ, వెంకటేష్ పాల్గొన్నారు.

వీరనాగమ్మ చల్లగా చూడాలి : ఎమ్మెల్యే

తిమ్మాజిపేట : వీరనాగమ్మ దేవత అందరినీ చల్లగా చూడాలని స్థానిక ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తిమ్మాజిపేటలో రెండు రోజులుగా కొనసాగుతున్న ఆరెకటికల కుల దైవం వీరనాగమ్మ దేవత మహోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు కాంగ్రెస్ నాయకుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమా వేశమయ్యారు. గ్రామాల్లో పార్టీ పరిస్థితులపై కొనసాగుతున్న పథకాల అమలుతీరుపై చర్చించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, నాగసాయిలు, మల్లేష్, అనంత చారి, నిరంజన్, శంకర్ పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో 40 వాహనాలు సీజ్

వెల్దండ, మే 9 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు భద్రతలో భాగంగా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశానుసారం శుక్రవారం కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మండల పరిధిలోని కొట్ర చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపట్టారు. సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, 50 మంది పోలీసు సిబ్బందితో కలిసి పెద్దఎత్తున తనిఖీలు నిర్వహించగా డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్, నెంబర్‌ప్లేట్లు లేని 40 ద్విచక్రవాహనాలు, 11 కార్లు, రెండు ఇతర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. వాహనాల యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. ప్రజలు వాహనాల నిబంధనలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు కురుమూర్తి, మహేందర్, శంషుద్దిన్, మాదవరెడ్డి, కృష్ణదేవ తదితరులు ఉన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్


సమ్మె వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

అచ్చంపేటటౌన్, మే9 (ఆంధ్రజ్యోతి) : దశాబ్దకాలాల పోరాటంచేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తే సహిం చేది లేదని, కేంద్ర ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. ఈ నెల 20న సార్వత్రిక కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సిబ్బంది కార్మికులు సమ్మె నోటీసులు అందజేశారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు రాములు, సాయిలు, గంగయ్య, సైదులు, వెంకటయ్య పాల్గొన్నారు.

● కల్వకుర్తి : మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు కోరారు. కల్వకుర్తి పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులతో కలిసి మార్కెట్ యార్డు ఆవరణలో సమ్మె పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సభ్యులు రాజు, యాదయ్య, రాజుగౌడ్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, శివ, నాగేష్ పాల్గొన్నారు.